## పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ఓటర్ అవగాహన

పాల్వంచ, నవంబర్10(కెరటం ప్రతినిధి)

పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో ఓటర్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్‌పై ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎర్రం చిన్నపయ్య అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిపిఆర్వో శ్రీలం శ్రీనివాసరావు, సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్ జిల్లా అవేర్నెస్ ప్రోగ్రాం అధికారి జిల్లా సివిల్ సప్లై డిపార్ట్మెంట్ డిఎం త్రినాధ్ బాబు, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ అధికారిని బీ.సులోచన రాణి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శీలం శ్రీనివాసరావు మాట్లాడుతూ గూగుల్ ప్లే స్టోర్ నుండి సి విజిల్ యాప్‌ని ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకోవాలని దాని ద్వారా ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలపై నివేదించడానికి ఈ యాప్ ఎంతో ఉపయోగకరమైనదని సూచించారు. ఈ యాప్ ద్వారా పౌరులు చట్ట విరుద్ధమైన ప్రచార కార్యకలాపాలను పంపడం ద్వారా నిమిషాలలో సంబంధిత రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లకుండానే వీడియో రికార్డింగ్ ద్వారా రిపోర్ట్ చేయవచ్చునని సూచించారు. వెంటనే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు సంఘటన స్థలానికి చేరుకొని ఖచ్చితమైన రిపోర్ట్‌ను తీసుకొని 100 నిమిషాలలో చర్యలు తీసుకుంటారని సూచించారు. కంప్లైంట్ చేసిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కావున ఎలాంటి భయం అవసరం లేదని సూచించారు, కావున చదువుకున్న యువత ప్రశాంత ఎన్నికల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఎన్నికల భాగస్వామ్యంలో యువత ఓటింగ్ పర్సంటేజ్ పెరగాలని ఆకాంక్షించారు. శ్రీమతి బీ సులోచన రాణి మాట్లాడుతూ 1950 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయడం ద్వారా ఎన్నికలకు సంబంధించిన బూత్ వివరాలు ఓటర్ లిస్ట్ లోని ఓటర్ వివరాలు ఈ వి ఎం ద్వారా ఏ విధంగా ఓటు వేయాలి అనే విధానాన్ని ఎన్నికల




సిబ్బంది వివరాలను కంప్లైంట్ లను, ఎన్నికల లో పార్టిసిపేట్ చేసే అభ్యర్థుల వివరాలను మొదలైన విషయాలను తెలుసుకోవచ్చు అని సూచించారు. సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ముఖ్యమైన నిరంతర కార్యక్రమమని దీని ద్వారా విద్యార్థులు ఏ విధంగా ఓటు వేయాలి అనే వివరాలను గ్రామంలోని తమ ఇంటి పరిసర ప్రాంతాల్లోని ఓటర్లను చైతన్యవంతపరిచే కార్యక్రమాన్ని దీని ద్వారా చేయాలని సూచించారు. ఎన్నికల సక్రమంగా జరగడానికి నిర్భయంగా ఓటు వేయడానికి ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేసే బాధ్యతను గ్రామాలలోని ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమాలను విద్యార్థులు చేయాలి అని గుర్తు చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ విద్యార్థులు ఎలక్ట్రోల్ లిట్రసి క్లబ్బుల ద్వారా అవగాహన కార్యక్రమాలన్నీ చేపడుతున్నందుకు కళాశాల విద్యార్థులను అభినందించారు.

త్రినాధ్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎన్నికలు నవంబర్ 30 వ తారీఖున ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతున్నాయని కావున ఈ అంశాన్ని ప్రజలకు వివరించాలని అందరూ ఓటు హక్కును వినియోగించుకునేలా విద్యార్థులు చైతన్య పరచాలని సూచించారు 80 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ఇంటి నుండే పోస్టల్ బ్యాలెట్ ను ఏ విధంగా వేయాలో విద్యార్థులకు వివరించారు, ఫిజికల్లీ ఛాలెంజ్డ్ ఓటర్లకు గల సదుపాయాలను వివరించారు, మొదటిసారి ఓటు వేస్తున్న



విద్యార్థులకు ఏ విధంగా ఓటు వేయాలి అనే అంశాన్ని వివరించడం జరిగింది. గ్రామాలలోని ఓటర్లకు కళాశాలలోని లిట్రసి క్లబ్బులు ఓటు యొక్క విలువను తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓటు పై పాటల ద్వారా అవగాహన కార్యక్రమాలను జిల్లా సాంస్కృతిక కళాబృందాలు పాటల ద్వారా వివరించారు, విద్యార్థులు ఎంత ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని ఓటర్స్ ప్లెడ్జ్ ద్వారా తాము ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు, వాల్ ఆఫ్ డెమోక్రసీ పై అందరూ ఓటు విలువను తెలియజేస్తూ స్లోగన్స్ మరియు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి పాపారావు, ఆర్ ఐ, సాంస్కృతిక కళాబృంద సభ్యులు పాగి వెంకన్న, పమ్మి రవి, కుమారి, గురవయ్య, బొమ్మెర ముత్యం, ఎన్ వి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



---

# అట్టహాసంగా నామినేషన్

- తొలిసారిగా దాఖలు చేసిన బీఎస్పీ అభ్యర్థి బాదావత్ ప్రతాప్..
- నీలి జెండాలతో భారీ ర్యాలీ..
- స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలు..



ఇల్లందు,నవంబర్10(కెరటం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నియోజకవర్గంలో చివరి రోజు బీఎస్పీ అసెంబ్లీ అభ్యర్థి బాధావత్ ప్రతాప్ అట్టహాసంగా శుక్రవారం నీలి రంగు జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించి రెవెన్యూ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బీఎస్పీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బీఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపి పార్టీలు కేవలం ఆస్తులను పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్న పార్టీలకు కాకుండా బడుగు,బలహీన వర్గాల ఆశయాల కొరకు అండగా నిలబడే బహుజన్ సమాజ్ పార్టీని గెలిపించాలని కోరారు.అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లందు నియోజకవర్గంలో ఒక్క పరిశ్రమ ఏర్పాటులో అధికార,ప్రతిపక్ష పార్టీలు పూర్తిగా విఫలమంతో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో బీఎస్పి పార్టీ తరఫున పోటీ చేస్తున్న తనను నియోజకవర్గ ప్రజలందరూ ఒక్క అవకాశం కల్పిస్తే ఖచ్చితంగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే రోల్ మోడల్ అసెంబ్లీగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.



---

## గ్రాన్యూల్స్ ఇండియా

# త్రైమాసిక ఫలితాలు

హైదరాబాద్, నవంబర్10(కెరటం ప్రతినిధి)



గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ సెప్టెంబర్ 30, 2023తో ముగిసిన త్రైమాసిక కాలానికి ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. క్యూ2ఎఫ్వై24లో కార్యకలాపాల ద్వారా ఆదాయం రూ.11,895 మిలియన్లు ఉంది. విలువ పరంగా చూస్తే మూడు శాతం వైవై వృద్ధి నమోదు చేసింది. విలువ పెరుగుదలతో పోలిస్తే వాల్యూమ్ వృద్ధి వైవై ఎక్కువగా ఉంది. యూఎస్ ప్రాంతంలో అమ్మకాలు బాగా పెరిగాయి. లాటమ్, యూరోపియన్ ప్రాంతాలలో క్షీణతతో పాక్షికంగా ఆఫ్‌సెట్ చేయబడింది. యాక్టివ్ ఫార్మాస్యూటికల్స్ ఇంగ్రిడియంట్స్ (ఏపీఐ), ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ ఇంటర్మీడియట్స్ (పీఎఫ్ఐ), ఫినిష్డ్ డోసేజ్‌లు క్యూ2ఎఫ్వై24కి వరుసగా 25 శాతం, 12 శాతం, 62 శాతం రాబడిని అందించాయి. ఆర్వోసీఈ 12.8 శాతం వద్ద ఉంది. నికర రుణం రూ. 9,895 మిలియన్లు, ఈబీఐటీడీఏకి నికర రుణం 1.41ఎక్స్ వద్ద ఉంది. ఈ సందర్భంగా గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ చిగురుపాటి మాట్లాడుతూ సిస్టమ్స్, ఐటీ భద్రతను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ఐటీ ద్వారా గణనీయంగా.. క్యూ1తో పోలిస్తే ఈ త్రైమాసికంలో ఈబీఐటీడీఏ, పీఏటీ సంఖ్యలు మెరుగ్గా ఉన్నాయన్నారు. క్యాపెక్స్, మ్యాన్‌పవర్, ఆర్ అండ్ డీ, ఈఆర్ఎం పరంగా కెపాబిలిటీ, కెపాసిటీ బిల్డింగ్‌లో కూడా పెట్టుబడి పెడుతున్నామని పేర్కొన్నారు.